నేటి దినపత్రిక
18వ వసంతం
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,25 నవంబర్ 2024 8 పేజీలు

## చిన్న వెంకన్న సేవలో
# డిజిపి ద్వారకా తిరుమలరావు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రంమైన చిన్న వెంకన్న ఆలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు ఆదివారం ఉదయం కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించారు. వారికి ఆలయ అధికారులు పండితులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా ద్వారకా తిరుమలరావు కుటుంబ సమేతముగా గర్భాలయంలో కొలువైన స్వామి అమ్మవార్లను దర్శించిప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేదఆశీర్వచనాలు పలికి స్వామివారి శేషవస్త్రాన్ని ప్రసాదాలను అందజేశారు. ఎన్‌వి సత్యనారాయణమూర్తి స్వామివారి జ్ఞాపకం అందించారు.

## అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి
# కూటమి ప్రభుత్వం కృషి

**- రాష్ట్ర గృహనిర్మాణ,పౌరసంబంధాల శాఖల మంత్రి పార్థసారథి**





**నూజివీడు,మేజర్‌న్యూస్:** సమాజంలో అన్ని సామాజిక వర్గాల వారి ఆర్థికాభివృద్ధికి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆదివారం నూజివీడు నియోజకవర్గ యాదవ సంఘమువారి కార్తీకవన సమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ సమ సమాజంలో అన్ని వర్గాలవారు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని, ఆలా జరిగినప్పుడే సమాజం ఎంతో మెరుగు పడుతుందని, దేశం ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.సమాజంలో అన్ని రకాల సామాజిక వర్గాల వారు ఒకరినొకరు సహాయం చేసుకొంటూ సోదర భావంతో కలిసి మెలిసి ఉంటే ఆరోగ్యకర సమ సమాజాన్ని

- తరువాయి 2లో..



## నేటి నుండి ప్రజా ఫిర్యాదుల
# పరిష్కార వ్యవస్థ

**మండల,డివిజనల్,మున్సిపల్ స్థాయిలో అమలు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీ ఆర్ఎస్)ను ఈ సోమవారం నుండి మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో

- తరువాయి 2లో..



## పెంచిన విద్యుత్ చార్జీలు
# ఉపసంహరించుకోవాలి

**స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి..**
**వామపక్ష పార్టీల జిల్లా సదస్సు పిలుపు**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరులో సిపిఎం,సిపిఐ,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తదితర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో జిల్లా సదస్సు జరిగింది.ఈ సదస్సుకు సిపిఎం నగర కార్యదర్శి పి కిషోర్, సిపిఐ నగర కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,సిపిఐ (ఎంఎల్)డెమోక్రసీ నగరకార్యదర్శి బద్దా వెంకట్రావు అధ్యక్షతవహించారు.జిల్లా సదస్సుకు ముఖ్య వక్తలుగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు వెంకటేశ్వరరావు,సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ జిల్లా నాయకులు తలారి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు కరెంటు చార్జీలు పెంచం అని ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని విమర్శించారు.

- తరువాయి 2లో..

# ఫీజుల చెల్లింపుపై విద్యార్థులను ఒత్తిడి చేస్తే కఠినచర్యలు

- ఏ కళాశాలలు హాల్ టిక్కెట్లు నిరాకరించడం చేయరాదు
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరిక



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల కారణంగా ఏవిద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కాకుండా నిరోధించడం చేయరాదని సంబంధిత కళాశాలల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ చదలవాడ ఆదేశించారు. జిల్లాలోని ఏడిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలలలో అయినా విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధిస్తే సంబంధిత కళాశాలలపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కళాశాలఫీజు చెల్లించక పోవడంవల్ల కొంత మంది డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వక పోవడం, వారిని పరీక్షలను రాయనీకపోవడం జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్లను ఎలాంటి హెూల్డ్ చేయకూడదని ప్రభుత్వం గైడ్లెన్స్ ఇచ్చిందని, ఎవరైనా కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల సర్టిఫికెట్లను హెూల్డ్ చేయడం చేస్తే సంబంధిత కళాశాలను బ్లాక్ లిస్టులో పెట్టడం, వారిపై జరిగే కఠిన చర్యలు తీసుకోవడం

- తరువాయి 2లో..

# గన్నవరం జంట హత్యల కేసును చేధించిన పోలీసులు..

- 48 గంటలలో నిందితుడి అరెస్టు
- ఆస్థి వివాదమే కారణమని వెల్లడి

మిగతా 2 లో..






# గన్నవరం జంట హత్యల కేసును చేధించిన పోలీసులు

**- 48 గంటలలో నిందితుడి అరెస్టు**

**- ఆస్థి వివాదమే కారణమని వెల్లడి**

**మండవల్లి,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా మండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గన్నవరం గ్రామంలో జరిగిన జంట హత్యల కేసులో ముద్దాయిని 48 గంటలలో అరెస్టు చేసిన కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి.రవికుమార్ మండవల్లి ఎస్సై రామచంద్ర రావు,వారి సిబ్బందిని జిల్లా పోలీసు అధికారులు అభినందించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముద్దాయిని అరెస్టు చేసిన మండవల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది. ఫిర్యాది భర్త రోయ్యూరు సురేష్ తండ్రి రోయ్యూరు సుబ్బారావుకి ఇద్దరు భార్యలు. మొదటి భార్య నాంచారమ్మ.ఈమెకు రోయ్యూరు నగేష్ బాబు సంతానం. నాంచారమ్మ చెల్లెలు అయిన భ్రమరాంభ రెండోవ భార్య,ఆమె కొడుకు రోయ్యూరు సురేష్. మొదటి భార్య కుమారుడు నగేష్ బాబు, రెండోవ భార్య కుమారుడు రొయ్యూరు సురేష్ లకు గత కొంత కాలంగా వారి తాత నాగలింగంచే సంక్రమించబడిన ఉమ్మడి ఆస్థి 41 సెంట్లు పోలం,192 గజాల ఇంటి స్థలం విషయమై గొడవలు జరుగుతున్నాయి. ఫిర్యాది భర్త,అత్త తోను రొయ్యూరు నగేష్ బాబు ఆస్థి మొత్తం తనకే ఇచ్చేయాలని గొడవ పడుతూ ఇవ్వకపోతే ఎప్పటికైనా నరికి చంపి ఆస్తిని చేజికించుకుంటానని తిరుగుతూ ఉండేవాడు. ఈ నెల 21వ తేదిన సాయంత్రం ఫిర్యాది,సురేష్ భార్య ఆమె తండ్రి సంవత్సరికం ఉన్నదని పిల్లలను తీసుకుని పుట్టింటికి ముసునూరు గ్రామము వెళ్ళింది. ఇంటి వద్ద ఆమె భర్త, అత్త మాత్రమే ఉన్నారు. 23వ తేదీ అర్ధరాత్రి సుమారు 2 గంటలకు సురేశ్,భ్రమరాంభ ఇంట్లో నిద్రిస్తూ ఉండగా ముద్దాయి రొయ్యూరు నగేష్ బాబు ఉమ్మడి ఆస్థి విషయమై ఏర్పడిన గొడవలు కారణముగా కక్ష కట్టి వారిని దారుణంగా కత్తితో నరికి చంపాడు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి 48 గంటలలో ఏలూరు డిఎస్‌పి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యములో కేసు చేధించారు. కైకలూరు రూరల్ సిఐ,మండవల్లి ఎస్ఐ వారి సిబ్బందితో హత్య చేసిన ముద్దాయిని అతి తక్కువ సమయములోనే ఈ కేసును చేధించిన రూరల్ సిఐ వి.రవి కుమార్‌ని,ఎస్సై రామచంద్ర రావు కానిస్టేబుల్ నాగార్జున,నాగ ఆంజనేయులను, నాగబాబు ఏలూరు డిఎస్‌పి ప్రశంస పత్రం నగదు బహుమతి అందించి అభినందించారు.

# ముగిసిన శిక్షణా కార్యక్రమం

కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎఫ్‌డిసి) ఆధ్వర్యంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) పరిపాలనా భవనంలోని పిజి రీసెర్చ్ ల్యాబ్ నందు రెండు రోజుల పాటు నాన్ టీచింగ్ సిబ్బందికి ఎంఎస్ ఆఫీస్‌పై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం ఆదివారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు అధ్యక్షత వహించగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ గారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ మనలో నైపుణ్యాలు ఉండే మనకు ఎవరూ సరిరారన్నారు. నిరంతర అభ్యసన ద్వారా మనలో జ్ఞానం ఎప్పుడూ పెరుగుతూ ఉంటుందని, దాన్ని ఇతరులకు నేర్పినపుడు అది మరింత పెరుగుతుందన్నారు.

ఉద్యోగులుగా మీరు నేర్చుకున్న సాంకేతిక అంశాలు వలన విశ్వవిద్యాలయానికి మంచి జరుగుతుందన్నారు. ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. మనకు ఏదైనా ఒక అంశంపై నూటికి 90శాతం తెలిసినా మిగిలిన 10శాతం తెలుసుకోవాల్సిన అంశాలు ఉంటాయని, కొత్త విషయాలు నేర్చుకునేందుకు ఆసక్తి కనబర్చాలన్నారు. వ్యవస్థ అభివృద్ధి చెందితే మనం కూడా అభివృద్ధి చెందుతామన్నారు.

ఎంఎస్ ఆఫీస్‌పై రెండు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమంలో వివిధ సాంకేతికతలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేట ర్‌లు ఎస్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.జి.కె.కశ్యప్, సిఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.రఘురామ్, సిన్‌టాక్స్ ఎన్ కంపెనీ సేల్స్ హెడ్ ఎం.వెంకట్, రీసోర్స్ పర్సన్‌లు షాజహాన్,సాగర్, జి.సంతోష్, ఎం.భార్గవ్,నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజుల చెల్లింపుపై విద్యార్థులను ఒత్తిడి చేస్తే కఠిన చర్యలు

మొదటిపేజి తరువాయి

జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఫీజును కళాశాలల అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని జీవోఇవ్వడం జరిగిందని, కళాశాలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏకళాశాలలోనూ విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు పెట్టరాదని సూచించారు.

# శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా అజ్ఞాత్మిక పీఠం వద్ద నేడు భారీ అన్న సమారాధన




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** :రాజవొమ్మంగి శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆజ్ఞాత్మిక పీఠం ప్రాంగణంలో సోమవారం భారీ అన్న సమారాధన కార్య క్రమం నిర్వహించనున్నట్లు స్థానిక పీఠ పర్యవేక్షకులు రిటైర్డ్ మాస్టర్ మరిషే నాగేశ్వరరావు తెలిపారు. కార్తీక మాసాన్ని పరిష్కరించు కొనిపిఠాపురం శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆజ్ఞాత్మిక పీఠం డాక్టర్ ఉమర్ అలీషా ఆధ్వర్యంలో రాజవొమ్మంగి శాఖ భారీ స్థాయిలో ఈ వన భోజన కార్యక్రమం చేపడుతున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. భక్తులు యావన్మంది సోమవారం ఉదయం నుండిపాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాల్సిందిగా ఆయన కోరారు.

# రాజ్యాంగం-హక్కులు-పరిరక్షణపై అవగాహన సదస్సు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** 26 నవంబర్ భారత రాజ్యాంగ దినోత్సవము సందర్భముగా మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాగంపే టలో గల అల్ ఫలా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీలో "భారత రాజ్యాంగము- హక్కులు- పరిరక్షణ" అనే అంశముపై కాకినాడ నగర ప్రముఖులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎండి. హలీమ్ మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగము చాలా ఉత్ కృష్టమైనదని, అన్ని మతాలవారు ఆచరించే ధార్మిక గ్రంధాల కంటే కూడా గొప్పదని వివరించారు. అన్ని మతాల వారు శాంతియుత జీవితము గడిపే విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించారని కొనియాడారు. భారత రాజ్యాంగం అమలులో ఉన్నత కాలము ప్రజలందరు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. ఎంపీజే రాష్ట్ర సభ్యులు హుస్సేన్ రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరించారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇమామ్ మోహియుద్దీన్ ఎంపీజే చేస్తున్న సవాకార్యక్రమాలను వివరించారు. భారత రాజ్యాంగంలో మనకు కల్పించబడిన హక్కులు గూర్చి ఎంపీజే సిటీ సభ్యులు ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రొఫెసర్ డా. ఎస్.ఏ.జి. అన్సార్ అలీ వివరించగ, ముఖ్య అతిథి ప్రముఖ న్యాయవాది సయ్యద్ సాలర్ భారత రాజ్యాంగము అవతరణ దాని అమలు గూర్చి పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం న్యాయవాది సాలార్ ని ఎంపీజే సభ్యులు ఘనంగా సత్కరించారు. చివరగా కాకినాడ జిల్లా అధ్యకులు ఎండి హలీమ్ భారత రాజ్యాంగ ప్రవేశికను సభకు హాజరైన వారందరిచేత ప్రతిజ్ఞ/ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఎంపీజే జిల్లా సభ్యులు, సిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్లా వందన సమర్పణ, మరియు జాతీయ గీత ఆలాపనముతో ఈ సమావేశము ముగిసినది.

## క్రికెట్ టోర్నమెంట్‌లో ప.గో.జిల్లా జర్నలిస్టుల విజయం



**తిరుపతి/ఏలూరు,మేజర్ న్యూస్:** తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా జట్టు. టోర్నమెంట్‌లో పశ్చిమ గోదావరి జిల్లా జట్టు కెప్టెన్ విజయ్ కుమార్ 50 రన్స్ చేసి జట్టును విజయపథంలో నడిపించాడు.జుట్టులో పాల్గొన్న మారేష్, వాసు, ప్రసాద్,స్వామి మంచి ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయి టోర్న మెంట్‌లో విజయం సాధించిన జిల్లా జట్టుకు ఏలూరులోని పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

## అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

మొదటిపేజి తరువాయి

స్థాపించ వచ్చునని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిసి, సామాజిక వర్గానికి రాజకీయ ఎదుగుదలకు యాదవ కులానికి పెద్ద పీట వేశారని మంత్రి పదవి ఎమ్‌పి, పదవితో పాటు అనేక మందికి శాసన సభకు పంపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుం దని రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్ష పదవి కూడా ఒక యాదవ కులానికి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని అలాంటి నాయకుడకు మనం కృతజ్ఞతతో ఉండాలని అన్నారు ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి యువత భవిషత్ కోసం ఎంతో కృషి చేస్తున్నారని అనేక ఆర్థిక సంస్కరణలు తెస్తున్నారని పరిశ్రమల అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తెచ్చారన్నారు తద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగాలు వస్తాయని అన్నారు. నియోజక వర్గంలో ఒకపెద్ద పాలేరులా పనిచేస్తానని, ఎవరైనా నేరుగా వచ్చి ఏ పనినైనా చేయించుకుని వెళ్ళవచ్చు అన్నారు. దళారులకు పెత్తనము చేసే వారికి నాదగ్గరతావులేదని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులను బహుమతులు ఇచ్చి మంత్రి సన్మానించారు. అనంతరం మంత్రిని కుల నాయకులు, పెద్దలు ఘనంగా సన్మానించారు.

## నేటి నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

మొదటిపేజి తరువాయి

పాటు మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వ హిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమ నించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల,డివిజనల్,మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వి కేంద్రీకరించినట్లు తెలిపారు.ప్రజలు ఈవిషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలి

మొదటిపేజి తరువాయి

మొదటిదాపాగా 6072 కోట్ల రూపాయలు రెండో దపగా 11,820 కోట్ల రూపాయలు దాదాపు 18 వేల కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల భారాన్ని రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వంమోపుతుందనివిమర్శించారు. దేశ పరువును అంతర్జాతీయంగా దిగజార్చిన గౌతం అదాని స్మార్ట్ మీటర్లను బలవంతంగా రాష్ట్రంలో వినియోగదారులకు బిగిస్తున్నారని విమర్శించారు. ప్రజలు, వివిధ సంస్థలు కరెంటు చార్జీలను, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ తమ అభ్యంతరాలను,వ్యతిరేకతను తెలుపుతూ విద్యుత్ నియంత్రణ మండలికి commn-secy@aprec.gov.in అడ్రస్‌కు మెయిల్స్ ద్వారా వర్తమానం పంపాలన్నారు.

రాష్ట్రంలో ప్రజలు విద్యుత్తు ఉద్యమం చేపట్టకముందే కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్తు చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రజలు సెల్ ఫోన్ రీఛార్జ్ చేసుకున్న మాదిరిగానే ముందుగానే కరెంటుకు డబ్బులు కట్టి రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సదస్సు కు సిపిఐ సీనియర్ నాయకులు బండి వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు.

# నేషనల్ 'నరక' రహదారికి మరమ్మతులు చేయండి





**– గోతులతోపాటు చిప్స్ దిబ్బలతో ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారి**

**– మరమ్మత్తులు చేసేవరకు దిగ్బంధం చేస్తామని స్థానికులు హెచ్చరిక**

**జీలుగుమిలి,మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి నరకానికి మార్గముగా మారిందని దుమ్ము కాలుష్యంతో అనారోగ్యం పాలవడం గోతుల్లో ప్రయాణంతో ప్రమాదాలు జరిగి నరకానికి పోయే మార్గంగా తయారైనట్లు స్థానికులు,వాహన సోధకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తల్లాడ–దేవరపల్లి జాతీయ రహదారిలో జీలుగుమిల్లి, తాటాకులగూడెం గ్రామాలవద్ద శుభ్రంగా ఉన్న జాతీయరహదారిని అధికారులు దగ్గరుండి తవ్వించి గోతులమయంగా తయారుచేసి స్థానికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని రహదారిపై ప్రయాణించే వాహనాల వలన వచ్చే దుమ్ముతో స్థానికులరోగాల బారిన పడుతుంటే, ప్రయాణం చేసే వాహన సాధకులు ప్రమాదాలకు గురై నరకానికి పోయే పరిస్థితిని అధికారులు కల్పించారని పలువురు ఆరోపిస్తున్నారు.ఎటువంటి గోతులు లేని ప్రాంతాన్ని యంత్రాల సహాయంతో తవ్విరహదారిని మొత్తం గోతుల మయంగా తయారుచేశారు. స్థానికులు అనేకసార్లు రహదారికి మరమ్మత్తులు చేయాలని ఆందోళన చేస్తే వారికి కంటి తుడుపుగా జోరున వర్షాలు పడుతున్న సమయంలో తారు చిప్స్ కలిపి తీసుకొచ్చి ఆ రహదారిపై పోసి తూతూ మంత్రంగా పనులు చేపట్టారు. నాలుగు రోజులు గడవకముందేరహదారి మొత్తం పెచ్చులూడి చిప్స్ మట్టి దిబ్బలుగా తయారయ్యి రహదారి పైన రెండు అడుగుల మేర దిబ్బలుగా మారిపోయింది. రహదారి నుండి లేచే దుమ్ము చిప్స్ గుట్టల పైన పేరుకుపోవడంతో రాత్రి సమయంలో వాహనాల వెలుతురులో వాహన సోధకులకు ఆ చిప్స్ దిబ్బలు గుర్తించక ప్రమాదాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యను పరిష్కరించండి అని జాతీయ రహదారి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన గతంలో రెండు సార్లు పోశాం మళ్లీ ఏం పోస్తాం అంటూ నిర్లక్ష్య దోరుణలో సమాధానం చెబుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడేలా రహదారి నిర్మాణం చేయకుండా వారికి నచ్చిన రీతిలో నాసిరకంగా పనులు చేసి బిల్లులు చేసుకున్నారుతప్పా ఆ రహదారికి ఎటువంటి మోక్షం కలిగించలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జాతీయ రహదారి మరమ్మతులు చేపట్టకపోతే రహదారిని ద్రగ్బంధించి వాహనాలు వెళ్ళకుండా అడ్డుకుంటామని రహదారి పోసేంతవరకు ప్రయాణాలు జరగనివ్వబోమని స్థానికులుహెచ్చరిస్తున్నారు.జాతీయరహదారి అధికారులు తక్షణమే శాశ్వతమరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## కోడి పందాల స్థావరంపై దాడి : 8 మందిపై కేసు నమోదు



**నూజివీడు,మేజర్‌న్యూస్:** రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్‌కి రాబడిన సమాచారం మేరకు ఆదివారం ఎస్సై వారి సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి మండలం కనసనపల్లి గ్రామంలో కోడిపందాల స్థావరంపై దాడులు నిర్వహించి 8మందిని అదుపులోనే తీసుకొని 7,100 రూపాయలను 10 వాహనాలను,2 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా కోడిపందాలు పేకాటలో నిర్వహిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని డయల్ 112 కు గాని ఎస్సై నెంబర్ 94407 96444 దాన్ని సమాచారం అందించిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలియ చేశారు.

## తణుకు మాంటిస్సోరికి అనుమతి లేదు

### : డిఇఓ వెల్లడి

**తణుకు,మేజర్‌న్యూస్:** తణుకులో ఆదివారం స్కూలు నిర్వహించడంపై ఏవీఎస్ విద్యార్థి సంఘ నాయకులు తణుకు మాంటిస్సోరి స్కూలు గేటు వద్ద బైఠాయించారు. విద్యార్థులపై చదువుల ఒత్తిడి ఏంటని ర్యాంకులే కావాలా అంటూనిరసనకు దిగారు. పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసి మాంటిస్సోరి విద్యా సంస్థకి ఆదివారం మీరు పర్మిషన్ ఇచ్చారా ? గంటల కొద్ది అరుస్తున్నా స్కూల్ ప్రిన్సిపాల్ పట్టించుకోవడంలేదని, వీళ్ళ తీరు చాలా రోజు,రోజుకి తీవ్రం అవుతుంది తప్ప మార్పు లేదు. ఆదివారం క్లాసులు ఎలా నిర్వహిస్తారని..? డిఇఓని ప్రశ్నించారు. డీఈవో మాట్లాడుతూ: మాంటిస్సో రి 10,ఇంటర్ విద్యాసంస్థలకు ఏ విధమైనటువంటి పర్మిషన్ లేదని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ఈ స్కూలుపై చర్య తీసుకుంటామని ఫోన్‌లో తెలిపారు.

## భాష్యం చైర్మన్ రామకృష్ణచే 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** ఆదివారం నాడు తణుకు భాష్యం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణచే ప్రేరణ సదస్సు నిర్వహించినట్లు పెనుగొండ భాష్యం ప్రిన్సిపల్ ఎన్‌వి అప్పారావు తెలియజేశారు.ఈకార్యక్రమంలో భాగంగా చైర్మన్ భాష్యంరామకృష్ణ మాట్లాడుతూ ప్రతివ్యక్తి విజయానికి తల్లిదండ్రుల ఆశీస్సులు ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించి,వారి ఆశీస్సులు పొందాలని,చదువును ఆర్జించే మహాయజ్ఞంలో విద్యార్థులు నిబద్ధతను కలిగి ఉండాలని, సమయం చాలా విలువైనదని కాబట్టి దాన్ని సద్వినియోగం చేసుకుని, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ, ఒత్తిడి లేకుండా ఇష్టంతో చదివితే రాబోయే పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చునని తెలియజేశారు.

ఈప్రేరణసదస్సుకు భాష్యం విద్యాసంస్థల వెస్ట్ జోన్ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ ,భాష్యం వెస్ట్ జోన్‌కు సంబంధించిన తణుకు,తాడేపల్లిగూడెం,పెనుగొండ,నల్లజర్ల, చింతలపూడి బ్రాంచ్ల నుంచి పదవతరగతి విద్యార్థులు సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాష్యం రామకృష్ణ తనయుడు భాష్యం సాకేత్ రామ్ స్వయంగా తన చేతులతో విద్యార్థులకి భోజనాన్ని వడ్డించి వారందరితో సహపంక్తి భోజనం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల గౌరవ సలహాదారు మైఖేల్ రాజు,భాష్యం కాకినాడ జోన్ఇన్చార్జ్ వి.గోవిందరాజు, తణుకు, భీమవరం, తాడేపల్లిగూడెం, పెనుగొండ నల్లజర్ల, చింతలపూడి బ్రాంచ్ ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## వడాలిలో పద్మశాలీల వన సమారాధన





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో పద్మశాలిల వన సమారాధనను గ్రామ సర్పంచ్ మరీదు దుర్గ శ్రీహనుమంతు,నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనసమారాధన గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. పద్మశాలి వనసమారాధన కమిటీ సభ్యులు మరీదు దుర్గాశ్రీహనుమంతు, వీరమల్లు నరసింహారావు లను ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో పద్మశాలీలతో పాటు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువత సంక్షేమంతో పాటు దేశాభివృద్ధిలో పాల్గొనాలి



భీమడోలు,మేజర్‌న్యూస్: ఆర్యవైశ్య యువత ఆర్యవైశ్యుల సంక్షేమంతో పాటు, దేశాభివృద్ధిలో సైతం పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని పలువురు వక్తలు కోరారు.ఆంజనేయ నగరం సమీపంలో గల కొబ్బరి తోటలో ఆదివారం భీమడోలుకు చెందిన ఆర్యవైశ్య యువత ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన మహోత్సవం కార్యక్రమాన్ని. నిర్వహించారు.కార్యక్రమంలో భీమడోలతో పాటు పాతూరు సోరప్పగూడెం కొలసానపల్లి పంగిడిగూడెం గ్రామాలకు చెందిన యువత మహిళలు ఆర్యవైశ్య మహిళా యువతలో పాల్గొన్నారు. తొలుత ఆర్యవైశ్యుల ఇష్ట దైవం వాసవి మాతకు పూజలు నిర్వహించారు.

## హేలాపురి బాలోత్సవం విజయవంతం కావాలి

**– స్టేట్ సైకాలజీస్ట్ సుబ్బారావు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** హేలాపురి బాలోత్సవం ఐదవ పిల్లల సంబరాలు విజయవంతం కావాలని స్టేట్ సైకాలజీస్ట్ ప్రత్యూష సుబ్బారావు అందరికీ విజ్ఞప్తి చేశారు. నేడు సార్ సిఆర్ రెడ్డి డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో బాలోత్సవం పోస్టర్ను ఆహ్వాన సంఘం పెద్దలు, వ్యక్తిత్వ వికాస విద్యాలయాల అధిపతిలు, టీచర్స్ సమక్షంలో ప్రత్యూష సుబ్బారావు ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరావు సమన్వయం చేశారు. పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యాలయాల వారు టీచర్లు పిల్లల్ని బాలోత్సవానికి సిద్ధం చేయాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు సంబరాలు వట్లూరులోని సిద్ధార్థ వెస్ట్ స్కూల్ నందు నిర్వహించడానికి కమిటీ నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు విజీఎం విఆర్ కృష్ణారావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ గుడిపాటి నరసింహారావు, సిద్ధార్థ విద్యాలయం చైర్మన్ కే సురేష్ బాబు కే సిద్ధార్థ, అపుస్మ ఏలూరు గౌరవ అధ్యక్షులు శ్రీకాంత్ శర్వాణి విద్యాసంస్థల డైరెక్టర్ లక్ష్మణ్ ఆహ్వాన సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్విజిఎమ్విఆర్ కృష్ణారావు,పిడి రత్నాకర్ రావు, ఎస్ కస్తూరి రావు, మేతర అజయ్ బాబు, కే.సోమలా నాయక్, పి కనకదుర్గ, కే శ్రీనివాసరావు, జి రాంబాబు, పి రవీంద్ర, డి.గణేష్ తదితరులు పాల్గొన్నారు. హేలాపురి బాలోత్సవం ఆహ్వాన సంఘం తరఫున.. గుడిపాటి నరసింహారావు

# కొప్పుల వెలమ సంఘీయుల ఐక్యత ఆదర్శనీయం





**– ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంస**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** సందర్భమేదైనా సంఘీయులంతా ఐక్యత చాటడం ఎంతో ఆదర్శనీయమని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కొప్పుల వెలమ సంఘీయులను ప్రశంసించారు. దెందులూరు మండలం గోపన్నపాలెంలో ఆదివారం ఏలూరు పట్టణ కొప్పుల వెలమ కుల సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహిం చారు. భారీ సంఖ్యలో సంఘీయులు ఈకార్తీక సమారాధనలో పాల్గొనడం తో వేదిక సందడిగా మారింది. ఆటలు,పాటలతో ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో 90 శాతం కంటే పైనే కొప్పుల వెలమ సంఘీయులందరూ తెలుగుదేశంపార్టీకి అండగా నిలిచారన్నారు. తాను అధికారంలోకి వచ్చిన అనంతరం దశలవారీగా హామీల అమలుకు కృషిచేస్తున్నామన్నారు. కొప్పుల వెలమ కళ్యాణ మండపం నిర్మాణానికి సముచితమైన స్థలాన్ని కేటాయిస్తానన్నారు. అర్హులకు పథకాల వర్తింపులో కూడా ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ప్రతి ఏడాది కార్తీక వన సమా రాధనలో ఆత్మీయంగా సంఘీయులంతా ఐక్యత చాటడం ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యతను కనపరి చారని ఎమ్మెల్యే మరోసారి గుర్తుచేశారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సాయం చేయడం తప్ప అన్యాయం చేయడం తెలి యనివారు కొప్పులవెలమనిఅన్నారు. మాజీ మంత్రి మరడాని రంగారావు మాట్లాడుతూ సంఘీయులు అభివృద్ధిచెందడంతో పాటూ, సంఘాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బడేటి చంటి, జెడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ సంఘం అధ్యక్షులు భీమవరపు పాపారావు, ప్రధాన కార్య దర్శి మరడాని అచ్యుతరావు, కోశాధికారి మూడెళ్ళ రంగారావు,సహాయ కార్యదర్శులు మరడాని చందు, ఆర్నేపల్లి తిరుపతి,సలహాదారులు బళ్ళ శివప్రసాద్,లచ్చిరెడ్డిగోవిందరావు, కార్యవర్గ సభ్యులు బేత పద్మావతి, టిడిపి నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, కార్పొరేటర్లు వంద నాల దుర్గాభవానీ, భీమవరపు హేమసుందరి, నల్లా కాశీ విశ్వేశ్వరరావు, సంబంగిజగదీష్,రెడ్డి నాగరాజు, ఘంటా ప్రసాదరావు పాల్గొన్నారు.

# రూ.3.75 లక్షలతో కచ్చా డ్రైయిన్ నిర్మాణానికి భూమి పూజ





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న కచ్చా డ్రైయిన్ నిర్మాణం పనులు భూమి పూజతో ప్రారంభించారు. ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో పద్మశాలి బజారులో రావి చెట్టు నుండి జడ్పీ స్కూల్ వరకు సుమారు 260 మీటర్లు కచ్చా డ్రైయిన్‌కు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహరావు చొరవతో రూ 3.75లక్షల నిధులు మంజూరు కావడంతో ఆయన పనులకు భూమిపూజ చేశారు. ఈడ్రైయిన్ నిర్మాణంపనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈకార్యక్రమంలో సర్పంచ్ మరీదు దుర్గ శ్రీహను మంతు, గురువు సుబ్రహ్మణ్యం,పందిరి శ్రీను,మార్వోతి మాధవరావు, ఇమ్మంది శీను, పందిరి అప్పన్న, మర్వోతి సత్యనారాయణ, పందిరి పెద్దింట్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డా.భోగరాజు పట్టాభి సీతారామయ్య కృషి చిరస్మరణీయం

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** స్వతంత్ర్య సమర యోధునిగా, ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులుగా డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య దేశాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని, నేటి తరానికి ఆదర్శప్రాయమని, గుండు గొలను గ్రామానికి చెందిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య అభ్యుదయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కాళీ బాబు, బి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే పట్టాభి సీతారామయ్య స్వగ్రామమైన ఏలూరు జిల్లా,గుండుగొలను గ్రామంలో అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పట్టాభి సీతారామయ్య జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. తొలుత ఆయన విగ్రహానికి సంఘ కార్యవర్గ సభ్యులతో పాటు, గుండుగొలను సొసైటీ మాజీ అధ్యక్షులు వివివి.భాస్కర్ పూలమాలలువేసి సత్కరించారు. అనంతరం అభ్యుదయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ,ఆంధ్రా బ్యాంక్‌ను స్థాపించిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్వగ్రామమైన గుండుగొలను గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు,ఆయన పేర ఒకస్మారక మందిరంతో పాటు,అప్పట్లో ఆయన వాడినవస్తువులతో ఒకమ్యూజియం ఏర్పాటు చేస్తామని అప్పటి ఆంధ్రా బ్యాంక్ ఛైర్మన్ రంగనాథన్ తన గుండుగొలను గ్రామ సందర్శించిన



సందర్భంగా వాగ్దానం చేశారనితెలిపారు. ఈ మేరకు అభ్యుదయ సంఘం సభ్యుల చొరవతో ఆయన కుటుంబీకులను దీనికోసం ఒక స్థలాన్ని కేటాయించారని గుర్తుచేశారు. కాలక్రమేన వాగ్దానాలు అమలుకాలేదు. ఈలోగా ఆంధ్రా బ్యాంక్ యూనియన్ బ్యాంక్‌లో విలీనమ య్యింది. అప్పటి అధికారుల వాగ్దానాలు నీటి మూటలుగామారాయి. కనీసం ఆంధ్రా బ్యాంక్‌ని విలీనంచేసుకున్నయూనియన్‌బ్యాంక్ స్థానికశాఖ అధికారుల సైతం బ్యాంక్ ఆవరణలో గల సీతారామయ్య విగ్రహాన్నికి పూలమాల వేయక పోవడం శోచనీయంగా వారు పేర్కొన్నారు. ఆంధ్రాబ్యాంక్ విలీనంతోనే వ్యవస్థాప కుడైన పట్టాభి సీతారామయ్యను అధికారులు మరిచి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమసంఘంమాత్రంఆయనపేరు మీద జయంతి పురస్కరించుకొని పలుకార్యక్రమాలను ఇప్పటికీ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కనీసం ఇప్పటికైనా కొల్లేరు ముఖద్వారంగా గుర్తింపు పొందిన ఏలూరు కాలువపై గల గుండుగొలను వంతెనను ఆధునికరించి,పునర్ నిర్మించిన వంతెన త్వరలో పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో సీతారామయ్య జ్ఞాపకార్థం వంతెన వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి,వంతెనకు పట్టాభి సీతారామయ్య వారిదిగా నామకరణం చేయాలని వారు కోరారు.

# ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

**– కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి**




**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** అందరూ ఐక్యంగా ఉండటం వల్ల అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి,కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడుఅన్నారు. ఆదివారం మండలం లోని ముత్యాలపల్లిలో జరిగిన కాపు వన సమారాధనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండాలని,కాపు కార్పొరేషన్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఎంతో అభివృద్ధి జరిగిందని,రాబోయే కాలంలో రాష్ట్రఅభివృద్ధికి ప్రణాళిక లు రూపొందించారని అన్నారు. కార్తీకమాసం సందర్భంగా ఆ యన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ని కాపుకులానికి చెందిన వారుకుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# అపార్ సమస్యల పరిష్కారానికి హెల్ప్ డెస్కులు ఏర్పాటు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** అపార్ ఐడెంటిటీ కార్డుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి పాఠశాలల వారీగా హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసినట్లు, భీమడోలు విద్యాధికారి భాస్కర్ కుమార్ తెలిపారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సహకారంతో మండలంలో ఇంతవరకు 87శాతం అపార్ కార్డులను నమోదు కార్యక్రమం పూర్తయిందన్నారు. ఇంకను సుమారు1800 విద్యార్థుల వివరాలు నమోదు చేయవలసి ఉందన్నారు. కార్డు నమోదుకు తప్పులు లేని, లేదా సవరణలు చేసిన ఆధార కార్డు అవసరమన్నారు. ఈమేరకు ఆధార్ కార్డులో వివరాల నమోదుకు జన్మ ధృవీకరణ పత్రం, ఇతర పత్రాలు తప్పనిసరి అన్నారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లి దండ్రులు వివరాలను సమర్పించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల వారీగా ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ సహకారంతో పూర్తిస్థాయిలో పూర్తయిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు.

# కేంద్ర మంత్రికి 'దేశం' నేత నాయుడు పరామర్శ



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** కేంద్ర ఉక్కు పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు పరామర్శించారు. ఆయన తండ్రి భూపతి రాజు సూర్యనారాయణ రాజు అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. కాగా నాయుడు అమెరికాలో ఉండటం వల్లఆదివారం ఫోన్లో మంత్రితో మాట్లాడి పరామర్శించారు. డిసెంబర్ 4న నాయుడు నర్సాపురం రానున్నారు. వచ్చిన తర్వాత కేంద్ర మంత్రి నివాసానికి వెళ్లి వ్యక్తిగతంగా కలిసి పరామర్శిస్తానని తెలిపారు.

# ఒకప్పటి వన భోజనం నేడు రాజకీయ కుల భోజనాలు !








**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పూర్వం రోజుల్లో కార్తీక మాసంలో అంటే ఒక కాలనీవాసులు అన్ని సామాజిక వర్గాలు కలిపి కుల వివక్షత లేకుండా సహపంక్తి భోజనాలు చేసేవారు, నేడు దానికి భిన్నంగా వనభోజనాలు తయారయ్యాయి, కులాలవారీగా విడిపోయి, రాజకీయ నాయకుల జోక్యంతో, ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎదుగుదల కోసం అధికంగా విరాళం ఇచ్చి కులాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయ పార్టీలలో ఉన్నతమైన పదవులుకోసం డిమాండ్ చేయడానికి ఉపయోగించు కుంటున్నారు,ఎందరో దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావులను కులాలు అంటగట్టి ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి, మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు, వంటి మహానుభావులను ,ఆది శంకరాచార్యుల వారిని, కుమ్మర,కవయిత్రి మొల్ల,శ్రీకృష్ణదేవరాయల వారిని,తాండ్ర పాపా రాయుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలను వాడుకుంటున్నారు. ఇలా అనేక సామాజిక వర్గాలు అందరూ గౌరవించవలసిన స్వతంత్రం కోసం పోరాడిన నాయకులను ఈ విధంగా చేయడం వల్ల భావితరాలు కుల వివక్షత పెరిగే అవకాశం మెండిగా ఉంది, నేటిరోజుల్లో కులమతాలకు అతీతంగా వివాహాలు జరుగుతున్నాయి, ఇటువంటి తరుణంలో ఈవిధంగా కొందరు వన భోజనాలు రాజకీయం చేయడం తగదని అంటున్నారు,

# దళిత క్రైస్తవ స్మశాన వాటికకు మోక్షం



**కైకలూరు,మేజర్ న్యూస్,**ఎట్టకేలకు స్మశాన వాటికకు మోక్షం కలిగింది. దళిత నాయకులు గత కొద్ది రోజులుగా స్మశాన వాటికను అభివృద్ధి చేయటం కోసం అహర్నిశలు కష్టపడి ఒక రూపాన్ని తీసుకువచ్చే దిశగా శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ సారధ్యంలో బోడావుల ఏలీషా రావు సహకారంతో కైకలూరు దళిత క్రైస్తవ స్మశాన వాటికలో పెరిగిన ముళ్ళ చెట్లను జేసిబితో తొలగించి అభివృద్ధి పనులను ప్రారంభించిన దళిత క్రైస్తవ స్మశాన వాటిక పరిరక్షణ కమిటి అధ్యక్షులు వీరాబత్తిన సుధ,ఉపాధ్యక్షులు రుంజుల విల్సన్,కార్యదర్శి వట్టిప్రోలు ఆనంద్, కోశాధికారి దండే రవిప్రకాష్, కార్యవర్గ సభ్యులు పానేం కిషోర్,గొంతుపులి నరేష్, ఏలూరు జిల్లా బిజెపి క్రిష్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు గోట్రు పాట్రిక్ పాల్,తలారి జాన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26న ఏలూరులో విభిన్న ప్రతిభావంతుల జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**ఏలూరు,మేజర్న్యూస్ :** అంతర్జాతీయ విభిన్న ప్రతిభావ ంతుల దినోత్సవ వేడుకల సందర్భముగా విభిన్న ప్రతిభావ ంతులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈనెల 26వ తేదీ ఉదయం: 8 గంటల నుండి ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానము నందు నిర్వహిస్తున్నామని విభిన్నప్రతిభా వంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.రాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో శారీరకవైకల్యం కలిగిన వారికి మూడు చక్రాల రిక్షా రేస్, జావెలిన్ త్రో, షాట్ పుట్ పోటీలు, దృష్టి లోపం కలిగిన వారికి పరుగు పందెం, షాట్ పుట్, క్రికెట్ (సీనియర్స్), బదిరులు (మూగ) వారికి పరుగు పందెం, షాట్ పుట్, క్యారమ్స్ మరియు మానసిక వైకల్యం కలిగిన వారికి పరుగుపందెం, సాఫ్ట్ బాల్, డిస్కస్ త్రో మొదలగు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, కావున క్రీడలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన విభిన్న ప్రతిభావంతులు ఈనెల 26వ తేదీ ఉదయం: 8 గంటలకు ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానమునకు రావలసినదిగా రాంకుమార్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో అభయ రక్షక మహిళా దళం గస్తీ చర్యలు





**ఏలూరు,మేజర్న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాలపై జిల్లాలో అభయ రక్షక మహిళా దళం గస్తీలు నిర్వహించారు. జిల్లా పరిధిలో గస్తీ నిర్వహణ జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల మేరకు,ఏలూరు,నూజివీడు,జంగారెడ్డి గూడెం, పోలవరం సబ్ డివిజన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గస్తీ నిర్వహణ జరిగింది. మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా గస్తీపై దృష్టి.గస్తీ చేపట్టిన ప్రదేశాలు పబ్లిక్ ప్రదేశాలు, బస్టాండ్లు రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలు.

ఆకతాయిలు మహిళలపై వేధింపులకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు అభయ రక్షక మహిళా దళం ప్రత్యేక బాధ్యతలు:మహిళల కోసం చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన అభయ రక్షక దళం సిబ్బంది అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యక్ష పర్యవేక్షణ మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ.అత్యవసర పరిస్థితుల్లో డయల్112 సేవలుపది నిమిషాల్లో బాధితులకు సత్వర రక్షణ.ప్రత్యేక దళం బాధితులకు మద్దతు అందించే విధానం.మహిళలలో భరోసాకల్పన మహిళా సిబ్బంది ప్రజలకు, విద్యార్థినిలకు భరోసా కల్పిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

పోలీసులు సమర్ధంగా స్పందిస్తారన్న నమ్మకాన్ని పెంపొందించడంలో చొరవ మహిళల రక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అభయ రక్షక దళం,మహిళల భద్రతను చూరగొనడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# బెల్ట్ షాపు నిర్వాహకురాలి అరెస్టు

**: 7 మద్యం సీసాలు స్వాధీనం**



**పాలకొల్లు,మేజర్న్యూస్:** ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిర్వహి ంచిన దాడులలో ఆచంట మండలం ఆచంట గ్రామంలో ఆది వారం మానుకొండ కుమారి అను వ్యక్తిని అరెస్టు చేసి ఆమె వద్ద నుండి 7 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడు లలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

## 26న బహుజనసేన ప్రథమ వార్షికోత్సవం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు నవాబ్ పేట కాలనిలో 26వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు జరిగే బహుజనసేన ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరవుతరని సేన వ్యవస్థాపక అధ్యక్షులు మత్తే బాబి తెలిపారు. విశిష్ట అతిథులుగా ఎన్జీవో నాయకులు చోడగిరి శ్రీనివాసరావు,జనసేన నాయకులు నారా శేషు ,దెందులూరు జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు, మాజీ ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,తెదేపా నాయకులు కొట్టు మనోజ్ ,చింతలపూడి జనసేన నాయకులు తూము విజయ్ కుమార్ తదితర పలువురు ప్రముఖులు,నాయకులు హాజరవు తారని బాబి పేర్కొన్నారు.

# మంత్రి సత్య ప్రసాద్,కొనకళ్ళకు గౌడ వన సమారాధనకు ఆహ్వానం



**కైకలూరు,మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణను విజయవాడలోని ఓ ప్రైవేట్ హెూటల్ నందు ఆదివారం రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పరసా ఏడు కొండలు ఆధ్వర్యంలో వన సమారాధన కమిటీ చైర్మన్ పడమట గణేష్ బాబు,కట్టా జగన్ కలిసి ఈనెల 25వ తేదీ అనగా సోమవారం మండవల్లి మండలం భైరవపట్నం గ్రామం శోభనాద్రిపుర అగ్రహారం నందు జరుగనున్న కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం 20వ కార్తీక వన సమారాధనకు తప్పకుండా రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. వారు తక్షణమే స్పందించి తప్పకుండా వస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ నాయకుడు పోసిన చెంచురామారావు తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళను కాపాడుకోవాలి : 150 మందికి వైద్య పరీక్షలు



**పాలకోడేరు,మేజర్ న్యూస్:** సర్వేంద్రియానాం నయనం ప్రదానం అని పెద్దలు చెప్పారని, అందువల్ల కళ్ళను కాపాడుకోవటం మన కర్తవ్యం అని కుముదవల్లి సర్పంచ్ భూపతిరాజు వంశీ కృష్ణం రాజు అన్నారు.ఆదివారం ఆయన గ్రామ పంచాయతీ కార్యాల యం నందు ఐడియల్ విజన్ సూపర్ స్పెషాలిటీ భీమవరం వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ శిబిరం నందు సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రాజు ఐడియల్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల జీతాలను తక్షణమే చెల్లించాలి

**- వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందరాజులు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** అఖిల భారత యువజన సమైక్య నగర సమితి ఆధ్వర్యంలో వాలంటీర్ల సమావేశం ఆర్.ఆర్. పేట,స్ఫూర్తి భవన్ నందు యువజన సమాఖ్య జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు కురెళ్ళ వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లంక గోవిందరాజులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్లు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో వారధిగా నిలిచారని తెలిపారు. ప్రజలకు చేసే సేవే పరమావధిగా భావించి పనిచేస్తున్న వాలంటీర్లను కూటమి ప్రభుత్వం తరఫున ఎన్నికల సమయంలో నారా చంద్రబాబునాయుడు వాలంటీర్లకు పదివేల గౌరవవేతనం ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుండి వాలంటీర్లకు జీతాలను నిలిపివేయడం దారుణమని విమర్శించారు.

వాలంటీర్ల సమస్యల పరిష్కారం చేయడంలో భాగంగా సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద కలెక్టర్లకు వాలంటీర్లు వ్యక్తిగత అర్జీలు అందజేయడం ద్వారా తమ సమస్యలకు ప్రభుత్వానికి విన్నవించాలని అఖిల భారత యువజన సమైక్య ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్ మాట్లాడుతూ ప్రజల వద్దకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను చేరవేయడంలో వాలంటీర్లు అద్వితీయమైన కృషి చేశారని కొనియాడారు కరోనా వంటి విపత్కర సమయంలో ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలో వాలంటీర్లు ప్రాణాలకు తెగించి పనిచేశారని అటువంటి వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెర్లాపు శ్రీను, ఆలూరి రమేష్ శ్రీను, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుక్కునూరులో గ్రీవెన్స్ డే

**- హాజరుకానున్న ఆర్డీవో యం.వి.రమణ**



**కుక్కునూరు,మేజర్‌న్యూస్:** ప్రతీ సోమవారం జిల్లా, డివిజనల్, మండల కేంద్రాల పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 25వ తేదీ జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి యం.వి. రమణ చేకుక్కునూరు మండల తహశీల్దారు కార్యాలయం నందు మండలస్థాయిలో గల అన్ని రకముల భూ సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నదని కుక్కునూరు తహసీల్దార్ కె.రమేష్‌బాబు ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేసారు.

## ఘనంగా మాజీ సైనిక ఉద్యోగుల వన సమారాధన



తణుకు,మేజర్‌న్యూస్: మాజీ సైనిక ఉద్యోగుల అసోసియేషన్ కార్తీక దామోదర పూజకార్తీక వనభోజనాల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తమ సంఘీభావాన్ని తెలిపారు. మాజీ సైనికులకు కావలసిన ఏ విధమైన సహకారం అయినా ప్రభుత్వం తరఫునుంచి వచ్చేలా చేస్తామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమ నిర్వాహకులు కార్యదర్శి పివిఆర్ మూర్తి ఉపాధ్యక్షుల వందరవల్లి త్రిమూర్తులు పూలమాల గంగాధర్ తమరావు వాసు ప్రవీణ్ ఎయిర్ ఫోర్స్ మాజీ పెద్దిరాజు ఇతరులందరూ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం,మేజర్‌న్యూస్: ఆరోగ్యమే మహాభాగ్యమని, యోగాతో మానసిక ప్రశాంతతని, యోగాతోశారీరక,మానసిక ఆరోగ్యప్రయోజనాలని ఎమ్మెల్యేపులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో సకారాత్మ ఫౌండేషన్ సంకల్ప సమాధి యోగ ఆధ్యాత్మిక ఆరోగ్య సేవా సంస్థ సంకల్ప సమాధి యోగ ఆధ్వర్యంలో ఉచిత యోగధ్యాన శిక్షణ తరగతులను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. 21 రోజులపాటు జరిగే ఉచిత యోగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రేమ్ నిరంతర గురూజీ డాక్టర్ నాన్న మాట్లాడుతూ ఒత్తిడిని జయించాలంటే యోగను ప్రతి ఒక్కరూ రోజువారి చర్యలో భాగంగా చేసుకోవాలని అన్నారు.

అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు గాదిరాజు సుబ్బరాజు, చెరుకువాడ సుబ్రమణ్యం రాజు, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు,అల్లూరి వెంకట రాఘవ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పివి ఎస్ఎస్ఎన్ రాజు (డిటిడిసి బాబు),వబిలిశెట్టి శ్రీవేంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముదునూరి సూర్యనారాయణ రాజు,ఆదిత్య శ్రీనివాస్, వేగేశ్న రమణరాజు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, బొమ్మదేవర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


## టిడిపి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



కలిదిండి,మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనిఅంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడు తూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుకలసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా ఐదు లక్షలు రూపాయలు వర్తిస్తుందని తెలిపారు. అలాగే కార్యకర్తలు సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ పెద్ద పీట వేస్తూవేలాది మంది కార్యకర్తలు ఆదు కొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు,తిరుమాని గోపాలకృష్ణ నల్ల మోతువెంకటేశ్వరరావు.మోకా రాంబాబు, బొడ్డు వెంకటేశ్వరరావు,తిరుమల శెట్టి నాగరాజు. కొపనాతి పెద్దిరాజు.అంద్రాజుసత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వీధిలైట్లు ఏర్పాటు చేయండి

**- అడవిని తలపిస్తున్న పరిస్థితి - కోతులు,పాములు బెడద**
**- 108,104 వాహనాల వద్ద కూడా అంధకారమే**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పలువురు రోగులు కోరుతున్నారు. ఆసుపత్రి ప్రాంగణం రాత్రి సమయమైతే అడవిని తలపిస్తూ అంధకారంగా మారిందని వాపోతున్నారు. దీనికి తోడు ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న చెట్ల పైన కోతులు పొదలలో విష సర్పాలు నిలయంగా ఉన్నాయని రాత్రి సమయంలో ఆస్పత్రికి వెళ్లే రోగులకు విష సర్పాల నుంచి ప్రమాదం ఉన్నట్లు పేర్కొంటున్నారు.

జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రి మండల కేంద్రంలోనూ జాతీయ రహదారికి ఆనుకుని ఉండటంతో రాత్రి సమయంలో కూడా ఈ ఆసుపత్రిలో పలువురు రోగులు వైద్య సేవలు పొందుతున్నారు వారు ఆసుపత్రికి వెళ్లాలని గేటు దాటాలంటే అడవిలో ప్రయాణించినట్లు అంధకారంగా ఉంటుందని తీవ్ర భయాం దోళన చెందుతున్నట్లు వాపోతున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న 108,104 వాహనాలు నిలిపే చోట మరింత అంధకారమే ఈ వాహన సేవలు అందించే వారి పరిస్థితి సెల్ ఫోన్ లైట్లు ఆధారం కావున ఉన్నత అధికారులు ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి దట్టంగా ఉన్న పొదలను తొలగించి వీధిలైట్లు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# సౌమ్యులు, ప్రజా సేవకు పరితపించే మనస్తత్వం ఎమ్మెల్యేకు సొంతం

**- పిఏసి చైర్మన్‌గా నియమితులైన అంజిబాబును సత్కరించిన జాతీయ కాపు సంఘం**

**భీమవరం,మేజర్‌న్యూస్:** సౌమ్యులు స్నేహశీలి ప్రజా సేవకు పరితపించే మనస్తత్వం గలవారు భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు అని, అటువంటి వ్యక్తికి రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ గా నియమించడం శుభ పరిణామమని జాతీయ కాపు సంఘం నాయకులు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ను నియమించిందుకు జాతీయ కాపు సంఘం నాయకులు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ అధ్వర్యంలో అభినందనలు తెలుపూ సత్కరించారు. శివకృష్ణ మాట్లాడుతూ క్యాబినెట్ హోదా కలిగిన పీఏసి చైర్మన్ పదవికి ఎమ్మెల్యే అంజిబాబుకు రావడం ఆనందదాయకమని, 3 సార్లు భీమవరం ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎమ్మెల్యే అంజిబాబుకు ఇటువంటి పదవి రావడం ఎంతో గొప్ప విశేషమని అన్నారు. కార్యక్రమంలో జాతీయ కాపు సంఘం సెంట్రల్ ఉపాధ్యక్షులు జడ్డ శ్రీనివాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపోలు ఆంజనేయులు, యర్రంశెట్టి నాగ సాయి, యర్రంశెట్టి బ్రహ్మాజీ,



యర్రంశెట్టి శ్రీనివాస్ రావు, జీవిఎస్ నాయుడు, నల్లం అన్నపూర్ణ, వర్ధినిడి వెంకట లక్ష్మీ, గంధం చిన్నా,శవరం హనుమంత్ రావు, శవరం రామ కృష్ణ, మధు సూదన్ రావు,చిన్నమిల్లి అబ్బులు, కొప్పినిడి భాస్కరరావు, తోట నాగు, తోట శ్రీను, బోయిన రాజేష్, యాళ్ల శ్రీనివాస్ రావు, కొప్పర్తి జలమయ్య, పంజానాగబాబు, చెన్నంశెట్టి సాంబ శివరావు, కొట్టు శ్రీనివాస్, గంజాల రాంబాబు,వర్రే గణేష్ తదితరులు పాల్గొన్నారు.